# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 02 డిసెంబర్ 2024

Digital Edition


## ఉత్కంఠకు తెర పడుతుందా?

### నేడు మహారాష్ట్ర సీఎం పేరు ఖరారు!



ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో బంపర్ మెజారిటీతో అధికారం తిరిగి దక్కించుకున్న మహాయుతి కూటమి తరపున సీఎం ఎంపికలో ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే.ఫలితాలు వచ్చి, పది రోజులు గడుస్తున్నప్పటికీ సీఎం అభ్యర్థిని కూటమి నేతలు ప్రకటించలేదు. ముఖ్యంగా కూటమిలో అత్యధికంగా వందకు పైగా స్థానాలు దక్కించుకుని అతి పెద్ద పార్టీగా నిలిచిన బీజేపీ.. సీఎంగా తమ అభ్యర్థిని పీఠం ఎక్కించాలని భావిస్తోంది. రెండుసార్లు సీఎంగా పని చేసి, గత సర్కారులో ఉప ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన దేవేంద్ర ఫడ్నవీస్.. మళ్లీ ఇంకోసారి ముఖ్యమంత్రిగా ఎంపికవ్వాలని పావులు కదుపుతున్నారు. కూటమిలోని మిగతా భాగస్వామ్యులైన శివసేన, ఎన్సీపీలు కూడా అధికారంలో వాటాకు తహతహలాడుతున్నాయి. ముఖ్యంగా శివసేనకు చెందిన అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే.. తన సీఎం పీఠం వీడేందుకు బెట్టు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు కూటమి నేతలు చర్చల్లో మునిగి తేలుతుండగా, మరోవైపు అర్ధాంతరంగా తన స్వగ్రామం సతారా జిల్లాలోని దారే గ్రామానికి షిండే రావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై షిండే నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. కూటమికి తన అన్ కండీషనల్ సపోర్టు ఉంటుందని, సోమవారం సీఎం అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.మామూలుగానే తాను స్వగ్రామానికి వచ్చానని, తీరిక లేని షెడ్యూల్తో అలసిపోయానని, అందుకే స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు షిండే తెలిపారు. అయితే ఆయన్ను కలిసేందుకు అభిమానులు పోటెత్తడంతో కాస్త అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. దీంతో త్వరలోనే ముంబైకి వెళ్తారని సమాచారం. నిజానికి ఈసారికి కూడా సీఎం పీఠం అధిష్టించాలనే షిండే భావించారు. తనకు కాకపోతే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండేనైనా గద్దెనెక్కించాలని భావించారు. అయితే ఆయన ప్రయత్నాలు ఫలించలేక పోవడంతో సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.

## రైతులకు గుడ్ న్యూస్..

### సంక్రాంతి తరువాత రైతు భరోసా :





ప్రజా గొంతుక డెస్క్ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తామని.. సంక్రాంతి పండుగ తరువాత పథకం నిధులు రైతుల అకౌంట్ లో జమ చేస్తామని ప్రకటించారువిధి, విధానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాలలో నిర్ణయిస్తామన్నారు. బీఆర్ఎస్ నేతలు చెప్పే తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని కోరారు. డిసెంబర్ లో అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా పై చర్చిస్తామని తెలిపారు.మా ప్రభుత్వం రైతు భరోసా కొనసాగిస్తుంది. మారీచుడు వచ్చి అడ్డుకున్నా రైతు భరోసా ఆగదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సబ్ కమిటీ వేశామని తెలిపారు. ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి ఇచ్చి చూపించాం. అలాగే రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ లు మారీచుల రూపంలో వస్తారు. ఎవ్వరూ ఆందోళన చెందకూడదన్నారు. రాబోయే రోజుల్లో సన్నాలకు కూడా బోనస్ లు ఇస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన సన్నాలు పండిస్తే.. వాటిని పేదలకే అందజేస్తామని తెలిపారు

## పవన్ మాటల్లో తప్పేముంది..



ప్రజా గొంతుక డెస్క్ కాకినాడ పోర్టు పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్న మాటల్లో తప్పేముందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన..గత ప్రభుత్వం పై విమర్శలు చేసారు. ఈ సందర్భంగా ఎందుకు కాకినాడ పోర్టు పై దృష్టి సాధించడం అనేది అందరూ తెలుసుకోవాలని.. గత ఐదేళ్లలో ఎవరిని పోర్టు లోపలికి అనుమతించలేదని తెలిపారు లోపల ఎలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఎటువంటి బోట్లు వస్తున్నాయి అధికారులు ఎవరెవరున్నారని తెలుసుకోవడానికి కనీసం మీడియా వారిని కూడా అనుమతించలేదని చెప్పారు.కాకినాడ పోర్టు నుంచి గత మూడేళ్లలో దుర్మార్గంగా 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయని స్పష్టం చేశారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఉచితంగా బియ్యం సరఫరా చేయమని ఆదేశాలు ఇస్తే.. దాదాపు 6300 కోట్ల రూపాయల బియ్యం లెక్కలు చూపించి ఇక్కడ నుంచి తరలించేశారని.. ప్రభుత్వానికి ప్రతి కిలోకి 43.40 ఖర్చయ్య బియ్యాన్ని వీళ్ల క్షేత్రస్థాయిలో పది రూపాయలకే తీసుకొని వెళ్ళిపోవడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ మాటల్లో తప్పేముందని దేశభద్రతను కూడా గత ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. రేపు అక్కడి నుంచి గంజాయి స్మగ్లింగ్ జరగదని రూల్ ఉందా అని ప్రశ్నించారు.




## ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జై షా..!

ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ఛైర్మన్‌గా భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మాజీ సెక్రటరీ జై షా బాధ్యతలు స్వీకరించారు. భారత్ నుంచి ఈ పదవి చేపట్టిన ఐదో వ్యక్తిగా జై షా నిలిచాడు.వచ్చే రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా ఇప్పటికే రికార్డ్ సాధించారు. ప్రస్తుతం జై షాకు 36 ఏళ్లు. చివరగా భారత్ నుంచి శశాంక్ మనోహర్ 2015-20 మధ్య ఐసీసీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. 2019లో బీసీసీఐ సెక్రటరీగా నియమితులైన జై షా.. ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టేవరకు ఈ పదవిలో కొనసాగారు.ఇక ఐసీసీ ఛైర్మన్‌గా జై షా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జై షా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని ఐసీసీ ప్రకటించింది. ఈ పదవిని చేపట్టడం గర్వంగా భావిస్తున్నట్లు జై షా తెలిపారు. లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెట్‌ను చేర్చడంపై ఫోకస్ పెడుతానని, మహిళల క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానని జై షా తెలిపారు.ఐసీసీ ఛైర్మన్‌గా జై షా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బీసీసీఐకి తిరుగుండదు. ఇప్పటికే క్రికెట్ పెద్దన్న చలామణి అవుతున్న బీసీసీఐకి మరింత పవర్ దక్కనుంది. ఇప్పటికే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో తమ వాదనను గెలిపించుకున్న భారత్.. భవిష్యత్తులో ప్రపంచ క్రికెట్‌ను ఒంటి చేత్తో ఏలనుంది.

## ప్రధాని మోదీపై ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు ..





ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వయనాడ్లోని మనంతవాడిలో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్రజల హక్కులు నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్న శక్తులపై తాము పోరాటం చేస్తున్నానని..కానీ ప్రధాని మోదీ మాత్రం ప్రజల గురించి ఆలోచించకుండా తన స్నేహితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇటీవల వయనాడ్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలు తీవ్రంగా నష్టపోగా.. కేంద్రం ఎలాంటి సాయం చేయలేదని తెలిపారు.ఇప్పుడు వయనాడ్ ఎంపీగా తాను అక్కడి ప్రజల అవసరాలు, హక్కుల కోసం పార్లమెంటులో పోరాడుతానని వ్యాఖ్యానించారు. మనదేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనం చేసేందుకు యత్నిస్తున్న వాళ్లకి వ్యతిరేకంగా ప్రజలంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ఏజెన్సీలైన సీబీఐ, ఈడీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని విమర్శించారు. విపక్షాలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదిలాఉండగా.. రెండ్రోజుల కేరళ పర్యటనలో భాగంగా ప్రియాంక, రాహుల్ గాంధీతో కలిసి శనివారం వయనాడ్కు వచ్చారు. తిరువంబాడిలోని ముక్కం, వండూరు, కొయ్కోడ్, నికంబూర్లోని కౌలై, మలప్పురం జిల్లాల్లో బహిరంగ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రాంత ప్రజలను కలిసి.. వారి బాగోగులు తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన వయనాడ్ లోక్సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ 4 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే.

# సమస్యల పరిష్కారంకోసం డివిజన్ లో పర్యటన



బీజేపీ నాయకులు చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జైరాం నగర్ లో రోడ్డు,డ్రైనేజీ,కరెంటు పోల్స్,వీది కుక్కలు మరియు దోమల సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని బస్తీ వాసులు తెలియజేయడంతో బస్తిలో పర్యటించి బస్తీ వాసులు పడుతున్న ఇబ్బందుల యొక్క వివరాలను బస్తీ వాసులను అడిగి తేకుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో మల్లేష్,బాబీ నీలా,శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,సీతారామయ్య,అంజి,చారీ,సురేష్,విట్టల్ గౌడ్,సుమంత్ యాదవ్,శ్రీకాంత్,సత్యనారాయణ,యాదగిరి,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖి ఆలయంలో అమావాస్య పూజలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 01 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో శ్రీ బగలాముఖి శక్తిపీఠ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బగలాముఖి అమ్మవారి ఉపాసకులు, వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు వైభవపేతంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి శ్రీ బగలాముఖి అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ఆవరణంలో హెూమం నిర్వహించారు. పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులైన కీర్తిశేషులు రామవ్వ అంజయ్య గుప్తా దంపతుల జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.

## సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ బాలసముద్రంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.నిర్ణత సమయంలో పూర్తి చేయాలనీ ఆదేశించారు.స్థానికంగా పార్క్ అన్యాక్రంతం కాకుండా చూడాలని సంబదించిన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల కోమల కిషన్,మాజీ కార్పొరేటర్ మాధవి రెడ్డి,డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బొంత రజిత సారంగం, డివిజన్ అధ్యక్షులు పల్లపు రమేష్, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా బుర్రా వెంకటేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇవాళ ఆమోద ముద్రవేశారు.ప్రస్తుత చైర్మన్ ఎం.మహేందర్రెడ్డి పదవీ కాలం డిసెంబర్ 3తో పూర్తి కానుంది.ఈ నేపథ్యంలో కొత్త చైర్మన్ నియామకం కోసం ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చింది.ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించగా సుమారు 45 అప్లికేషన్లు వచ్చినట్లుగా తెలిసింది. రిటైర్డ్ ఐఏఎస్లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు సైతం ఈ పోస్టు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అందులో బుర్రా వెంకటేశ్ పేరును ప్రభుత్వం సిఫార్సు చేస్తూ ఆమోదం కోసం ఫైల్ను రాజభవన్కు పంపించింది. తాజాగా ఆ ఫైల్కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. డిసెంబర్ 3న టీజీపీఎస్సీ చైర్మన్ గా బుర్రా వెంకటేశం బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు తెలుస్తున్నది.1995 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన ఆయన ప్రస్తుతం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కొనసాగుతున్నారు.ఐఏఎస్ వెంకటేశంకు ఇంకా నాలుగేళ్ల సర్వీస్ ఉంది. 2030 వరకు ఆరేళ్ల పాటు ఆయన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా కొనసాగనున్నారు.

## పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాలకు ఉజ్వల బావుటగా నిలుస్తుంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వనాల పరిరక్షణ,పెంపోందించుకోవడం మన బాధ్యత అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 60వ డివిజన్ వడ్డేపల్లిలో గల %+వీ=% అపార్ట్మెంట్స్ లలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అపార్ట్మెంట్ ఆవరణలో మొక్కలు నాటారు.దాదాపు 274 కుటుంబ అవసంగా ఉన్న అపార్ట్మెంట్ లో అందరూ కలిసికట్టుగా మొక్కలు నాటడం చాలా గొప్ప విషయం అని అన్నారు.అపార్ట్మెంట్ లో ఉన్న ప్రధాన నీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మొక్కలు నాటడం వలన భవిష్యత్ తరాలకు ఉజ్వల బాటలు వేసినవాళ్ళం అవుతామని అన్నారు.అసెంబ్లీ అన్ని సమిష్టి నా గెలుపులో భాగస్వామ్యం అయినా %+వీ=% అపార్ట్మెంట్ వాసులకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే నాయిని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించుకుని ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సుధాకర్,రవీందర్,సమ్మయ్య,అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు గోలి రవీందర్,కోట రామ్చంద్రారెడ్డి, దొంగరి నవీన్ కుమార్,అపార్ట్మెంట్ వాసులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింహ గర్జనకు తరలి వెళ్లిన మాల మహానాడు నాయకులు




వలిగొండ డిసెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి

మాలల ఆత్మగౌరవం కోసం ఆదివారం వలిగొండ మండలం లోని అన్ని గ్రామాల నుండి మాల మహానాడు నాయకులు హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జనకు తరలి వెళ్లారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకే సింహం గర్జనకు వెళ్తున్నామని తెలిపారు. మాలలపై దుష్ప్రచారం చేస్తున్న మాలలు శాంతియుతంగా సభను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు వలిగొండ మండల కమిటీ జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 01:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ఉన్న ఉన్నత పాఠశాలల నుండి 19 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మొదటి బహుమతి రేవతి 9 తరగతి జడ్పీహెచ్ఎస్ శివంపేట,రెండవ బహుమతి శ్రీవల్లి 10 తరగతి గొట్టిముక్కుల మరియు మూడవ బహుమతి నికిత 10 తరగతి కస్తూరిబా గాంధీ పాఠశాల గూడూర్,మండల విద్యాధికారి బుచ్చా నాయక్ చేతుల మీదుగా బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 01:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం,తాళ్లపల్లి తండాకు చెందిన వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. తాళ్లపల్లి తండాకు చెందిన ధనావత్ మోతిలాల్, 38 సంవత్సరాలు, ఇద్దరు భార్యలు ఉండడంతో కుటుంబ కలహాలు చోటు చేసుకున్నాయి. మనస్థాపానికి గురైన మోతిలాల్ పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో ఆసుపత్రికి తరలించడం మృతి చెందాడు.

## సుచిత్ర సర్కిల్ లో తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర సర్కిల్ లో 132 జీడిమెట్ల డివిజన్ లో ఆదివారం తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా గుమ్మడి మధుసూదన్ రాజ్ ముదిరాజ్ తెలంగాణ సీనియర్ ఉద్యమకారుని ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో నాగేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా గుమ్మల స్వామి ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ చేతుల మీదుగా నివాళులు అర్పించారు. దమ్మని శివకుమార్ ముదిరాజ్,సాయిలు ముదిరాజ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో భారీ ఎన్కౌంటర్ ఏడుగురు మావోయిస్టుల మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు.తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి.

## ఈర్ష ద్వేషాలు విడనాడి సన్మార్గంలో నడవాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనుసుల్తాన్ కృష్ణ – లక్ష్మి సుల్తాన్ సుదర్శన్ – సాహితి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు అయ్యప్ప మాల ధరించిన ఉన్న భక్తులు ఈర్ష ద్వేషం విడనాడి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు దైవ ధ్యానంలో ఉండాలి భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్ చింతల సాయిలు ఉప్పు ఆంజనేయులు సుక్క సుదర్శన్ తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ ఉప్కగుల నాగరాజు పాలమాకుల అశోక్ పస్తం కృష్ణ కామిశెట్టి మణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి భరోసా

గోపాల్ పేట:– మండల కేంద్రంలోని రేకుల గడ్డ చెందిన బత్తుల రాములు(77) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం మరణించాడు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందా సత్యశీలా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మానవత దృక్పథంతో స్పందించి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం మృతుడి భర్య నాగమ్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న, కేతేపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, కొంకలి కృష్ణయ్య, నాగరాజు, కొంకలి వెంకటేష్ , శ్రీశైలం, గొల్ల పుల్లయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బొల్లమల్ల నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్

నిస్వార్థ సేవకు దక్కిన అరుదైన గౌరవం  కుత్బుల్లాపూర్  ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కు చెందిన నర్సింగ్ సామాజిక సేవలను గుర్తించిన అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ ముంబైలో ప్రొఫెసర్ మధు క్రిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు పొందిన నర్సింగ్ రావు.నిస్వార్థ సమాజ సేవకుడికి అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ సమాజ సేవకులు, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్, సీనియర్ జర్నలిస్ట్ బొల్లమల్ల నర్సింగ్ రావు చేస్తున్న సామాజిక సేవలను అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ గుర్తించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ అంబాసడర్, ఛైర్మన్ అండ్ చీఫ్ రెక్టర్ ఆఫ్ ఏయుజీపీ, ఎమినెంట్ సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్ చేతుల మీదుగా బొల్లమల్ల నర్సింగ్‌రావు ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు. హెూలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ రౌత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌తో పాటు ఫరాబీ కజఖ్ నేషనల్ యూనివర్సిటి ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డేమ్ తత్యానమాల్, శ్రీలంక మెడిసిన ఆల్టర్‌నేటివ డైరెక్టర్‌లు రోషన్ మద్దుమగె, సుగత్ కోటిన్‌కడువలు పాల్గొన్నారు.దళిత కుటుంబంలో జన్మించిన బొల్లమల్ల నర్సింగ్‌రావు చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకోర్చి జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ.. ఎదుగుతూ సమాజంలో ఉండే పేదవారి,అభాగ్యుల పట్ల ఎంతో కరుణ కలిగి ఉండేవారు. తనకు తోచిన విధంగా పేదలకు సాయం చేస్తుంటారు. కరోనా సమయంలో సైతం పేదలకు నిత్యావసర సరుకులు, ఆహారం, పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతూ పలువురి ప్రశంసలు పొందారు. తోటి మనిషికి సాయం చేయాలనే తపన నర్సింగ్ రావులో చిన్నతనం నుండే ఉండేదని ఆయన బంధువులు, స్నేహితులు చెబుతుంటారు.అంతేకాక నర్సింగ్‌రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ దళితులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుండి పోరాడతారు. పాత్రికేయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందారు. నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో స్పందిస్తూ తనకు ఈ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, తన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసిన అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థకు, ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిరుపేదలకు, అభాగ్యులకు మనకు తోచిన విధంగా సహాయం చేయాలని నర్సింగ్‌రావు సూచించారు.అదేవిధంగా తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి నర్సింగ్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 11 నెలల్లో 52 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను సందర్శించిన డాక్టర్ రాజా రమేష్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





రామకృష్ణాపూర్ పట్టణంలో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమాన్ని నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చెన్నూరు నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ పట్టణంలోని గురుకుల పాఠశాలను సందర్శించి పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యను ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని గడిచిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని మండి పడ్డారు. పాలనను గాలికి వదిలేసి, నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన పెట్టుకుంటుందని ఆరోపించారు. గురుకుల బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేయడం కాదు ఇబ్బంది పడుతున్నటువంటి విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని ఎటువంటి ఇబ్బంది అయినా మేము ఉంటామని విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడినటువంటి సరైన ఆహారం అందించేంతవరకు వారికి నాణ్యమైన విద్య అందించేంతవరకు కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి వెంట పడతామని విద్యార్థులకు భరోసా కల్పించడానికే అని తెలియచేశారు.రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని ముఖ్యమంత్రి ఢిల్లీకి తిరిగె సమయం సరిపోతలేదని దుయ్యబట్టారు.విద్యార్థులు చనిపోతున్న కూడా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి విద్యార్థుల ప్రాణాలను కాపాడే అవగాహన లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నుండి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు, అనిల్ రావు,జిలకర మహేష్,గడ్డం విజయలక్ష్మి, అలుగుల శ్రీలత,పారుపల్లి తిరుపతి, కోఆప్షన్ సభ్యులు రజియా, సీనియర్ నాయకులు జక్కన్న బోయిన కుమార్,రామిడి లక్ష్మీకాంత్, బొమ్మ భూమయ్య గౌడ్,నందిపేట సదానందం,ఎల్లబెల్లి మూర్తి,అర్నె సతీష్,వేనంక శ్రీనివాస్,చంద్ర కిరణ్ ,జాన రాజశేఖర్, ఆశనవేణి సత్యనారాయణ,పిల్లి సతీష్, మని తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత కరాటే శిబిరం

షాద్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సార వినయ్ కుమార్ గౌడ్ ప్రోత్సాహం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ, తిమ్మాపూర్ గ్రామంలో కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్ నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిబిరాన్ని షాద్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అమ్మ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ సార వినయ్ కుమార్ గౌడ్, గుర్తించి కరాటే టీంకి ఉచితంగా కరాటే కిక్ బాక్సింగ్ బ్యాగ్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ల సెట్ అందజేశారు.ఈ సందర్భంగా సార వినయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రౌండ్ లేదు కదా మీకు?" అని అడిగారు. అయితే, "గ్రౌండ్ లేకున్నా పరవాలేదు, ఎక్కడైనా సరే విద్యార్థులు విద్యను అభ్యసించాలని" తెలిపారు.విద్యార్థులు అందరూ ఎక్కడైనా సరే నేర్చుకుంటామనే నమ్మకంతో విద్యార్థులను చూసి గర్వపడుతున్నాను అని పేర్కొన్నారు.తిమ్మాపూర్ గ్రామంలోని కరాటే విద్యార్థులను అభినందిస్తూ, ఎలాంటి సహాయం అయినా నేను చేస్తాను అని అన్నారు.ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం కరాటే చాలా ముఖ్యం అని, శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు."మీరు ఇక్కడే కాకుండా జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలలో ముందంజ ఉండాలి. ఎన్నో బహుమతులు గెలవాలి" అని విద్యార్థులకు ధైర్యం ఇచ్చారు.మరింతగా, కరాటే నేర్పిస్తున్న శివకృష్ణ మాస్టర్, మీ తల్లిదండ్రులు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు మరింత ప్రేరణను ఇచ్చినట్లు, సార వినయ్ కుమార్ గౌడ్, సందేశం విద్యార్థులకు దోహదపడింది.

# ఎమ్మెల్యే వివేక్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్  కుత్బుల్లాపూర్  ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ శివనగర్ 'ఏ' కాలనీవాసుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాలనిలో పర్యటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయటంతో కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ఇటీవల కాలనీ వాసులు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ లతో మాట్లాడి సిసి రోడ్ల నిమిత్తం రూ.62 లక్షల 40 వేలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విన్నపం మేరకు శివనగర్ ఏ లో శ్రీశైలం గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... గత పదేళ్లుగా ఎమ్మెల్యే వివేక్ మాయ మాటలు చెప్తూ ప్రజల్ని మోసం చేశారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.గత ఎన్నికల్లో కొన్ని కుల సంఘాలకు చెరువులు,కుంటల్లో కమిటీ హాళ్లకు స్థలాలు ఇచ్చి మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే వివేక్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశం గౌడ్, నాగరాజు గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మారావు, ఐఎన్టియుసి నాయకులు ఐలయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి, హజార్, టీజీ నాయుడు, ఎల్లన్న, మొవ్వ రవి కిరణ్, నరేష్ గౌడ్, శ్రీకాంత్, కుకురంచౌదరి, హుస్సేన్, అభిలాష్, రాము, సరస్వతి, శాంత మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి





కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగం తెలంగాణ ఉద్యమానికి శాశ్వత స్ఫూర్తిపట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో,

రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని,శంషాబాద్ టౌన్,మున్సిపాలిటీలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు శంషాబాద్ బస్టాండ్ వద్ద అత్యంత శ్రద్ధాభారిత వాతావరణంలో జరిగాయి.కిష్టయ్య త్యాగానికి ఘన నివాళిపట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ:"కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగం తెలంగాణ ఉద్యమానికి శాశ్వత స్ఫూర్తి. ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవడం, తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు గుర్తు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం" అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు,రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బైరమణి మల్లేష్ ముదిరాజ్,కౌన్సిలర్ మేకల.వెంకటేష్,బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, కుందేళ్ల సుద్దులు, బొబ్బిలి దీపక్, నుకం మురళి, శంకర్, తోట రాములు, బండి రమేష్, బొబ్బిలి శేఖర్, జిల్లా ఆనంద్, మహేందర్, కుందేళ్ల బిక్షపతి, జిల్లా శీను, మాలి రాము, గంట శ్రీరాములు, మెడికల్ ప్రవీణ్, నిమ్మ వేదవ్యాస్, జంగయ్య ముదిరాజ్, నూరుకొని మురళి, బిరుకోని శంకర్, ముత్తబోయిన రఘు, పళ్ళముని లింగం, పూలపల్లి సిద్దులు, బొబ్బిలి ఉమామహేశ్వర్ తదితరులు.ఈ సందర్భంగా, పాల్గొన్నవారు కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఉద్యమ చరిత్రను చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు."ఇలాంటి కార్యక్రమాలు కొత్త తరాలకు స్ఫూర్తినిస్తాయి మరియు ఉద్యమాల త్యాగాలను చరిత్రలో నిలిచేలా చేస్తాయి" అని ప్రతి ఒక్కరూ పేర్కొన్నారు.

# సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ అకాల మరణం పార్టీకి తీరని లోటు



సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాజేంద్రనగర్ డిసెంబర్ 1 (ప్రజా గొంతుక )

శంషాబాద్,కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ,"ఎన్. బాల మల్లేష్ పార్టీకి, ఉద్యమాలకు అసమాన సేవలందించారు. ఆయన జీవితం త్యాగం, కృషి, ప్రజల హక్కుల సాధనకు ప్రతీకగా నిలుస్తుంది" అని కొనియాడారు.1966, జూన్ 15న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాచ్రాల్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బాల మల్లేష్ చిన్ననాటి నుండి విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా,పాల్గొన్నారు.విద్యార్థి ఉద్యమ నేతగా:,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన,కార్యదర్శి,అధ్యక్షుడిగా.,క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యలపై గొప్ప నాయకత్వం చూపారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా 12 సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పాటుపడుతూ, బీసీ హక్కుల సాధనలో క్రియాశీలక పాత్ర పోషించారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఇటీవల జాతీయసమితిసభ్యుడిగా,ఎన్నికయ్యారు.బాల మల్లేష్,పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఎలాంటి బాధ్యత అప్పగించినా, దానిని వీరసైనికుడిలా స్వీకరించి పూర్తిచేశారు. వామపక్ష పార్టీలతో పాటు మేధావులు, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసేందుకు విశేష కృషి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,కే. రామస్వామి, ప్రభు లింగం, యాదగిరి, దత్తు నాయక్, సత్యనారాయణ, నర్రగిరి, మహేశ్వర మండలంలో పల్నాటి యాదయ్య, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, శంకరపల్లి సుధీర్, మోహన్ రెడ్డి, మంజుల, తదితరులు.ఈ కార్యక్రమంలో నాయకులు,ఆయన,సేవలను,కొనియాడుతూ, "మల్లేష్ జీవితం, త్యాగాలు ఈ తరానికి మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తాయి" అని అన్నారు."పార్టీకి, ప్రజల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది."

# 2 కె రన్ ను ప్రారంభించిన విద్యాధికారి గురువారావు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు 2 కె రన్ కార్యక్రమం జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులు 2 కె రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు మండల విద్యాధికారి చేతుల మీదుగాబహుమతులు అందజేయడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మఖ్య అతిథిగా ఎమ్మార్వో హరికృష్ణ విచ్చేసి విజేతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య శోభ శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ ట్రినిటీ పాఠశాల చైర్మన్ కృష్ణారావు ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో

పేదింటి బిడ్డకు ప్రభుత్వ కొలువు సాధించిన శ్రావణిని సత్కరించిన గ్రామస్తులుపట్టుదల ఉంటే సాధించలేనిదేమీ లేదని నిరూపించింది ఆ యువతిప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన అవ్వారి శ్రీనివాస్, రమాదేవిల చిన్న కూతురు శ్రావణి, పేదరికాన్ని జయించి తన కోరికైన ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యాన్ని సాధించింది.పేదరికం వెంటాడినా, తాను అనుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ శ్రమించి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి జూనియర్ అసిస్టెంట్ (కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్, రంగారెడ్డి) ఉద్యోగం సాధించింది.ఈ సందర్భంగా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు శ్రావణిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, చాకలి శేఖర్, ఆకుల రామకృష్ణ, ఖాజపాష, బద్ద తిరుపతయ్య, రాజేందర్, రొయ్యల జంగేశ్, మొహిజ్ ఖాన్, తరుణ్ సాయి, కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్కూలు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలి




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మేరు కులస్తులను బిసి డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ మేరు మేరు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం వరంగల్ ఎల్లంబజార్ లోని మేరు భవన్ శ్రీరామ మేరు భజన మందిరం లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మేరు కులస్తులు చాలా బీదరికంలో ఉన్నారని తమ కులవృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాల ద్వారా మేరు కులస్తులకే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మేరు కులస్తులు టైలర్ పనిలో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నందున 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని నిరుపేద మేరు కులస్తులకు ప్రభుత్వం జుకీ పెద్ద మేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని మేరు కులాన్ని బీసీ డీ నుంచి బిసి ఎ లోకి మార్చాలని కోరారు వరంగల్ లోని టెక్స్టైల్ పార్కులో మేరు కులస్తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని మేరు టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని వరంగల్ జిల్లాలో మేరు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారుఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం ముఖ్య సలహాదారులు సంఘ రాజయ్య స్వామి, బోలకొండ రవితేజ, గట్ల నాగేశ్వర్ రావు గార్లను, జిల్లా లీగల్ అడ్వైజర్ గా రాయబారపు భిక్షపతి ని,నియమించారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మేరు సంఘం ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజినీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింగరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమశివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఒడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమ మధుకర్, బోలకొండ కృష్ణ , మహిళా కోశాధికారి సోమ లక్ష్మి , వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్, కర్నె వాసుదేవ్ , ఒడపల్లి ప్రభాకర్, వోడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ లో అంగరంగ వైభవంగ కార్తీక దీపోత్సవ కార్యక్రమం

దీపోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొని హిందూ ఐక్యతను చాటిన షాద్ నగర్ ప్రజలుబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ పట్టణం హాజీపల్లి రోడ్డు ఆకుల మణయ్య గ్రౌండ్ లో ఛత్రపతి శివాజీ కల్చరల్ %౭% సోషల్ ఆర్గనైజేషన్ సింగారం యాదగిరి నివాస్, సింగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగ నిర్వహించిన లోకకళ్యాణార్థం, సామూహిక కార్తీక దీపోత్సవం వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఉత్సవాలలో భాగంగా శివానంద స్వామి, గౌరయ్య స్వామి, సంగయ్య స్వామి, మహేష్ స్వామి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మల్లులం రాము, బర్మలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కార్తీక మాసోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఛత్రపతి శివాజీ కల్చరల్ %౭% సోషల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కార్తీక దీపోత్సవ వేడుక లో అందరూ పాల్గొని, షాద్ నగర్ ప్రజలు హిందూ ఐక్యత ను చాటారని అభినందించారు.అదేవిధంగా, షాద్ నగర్ పట్టణంలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన ఛత్రపతి శివాజీ కల్చరల్ %౭% సోషల్ ఆర్గనైజేషన్ వారికి అభినందనలు తెలిపారు.భారతీయులు వెయ్యి సంవత్సరాల బానిసత్వం కారణంగా సనాతన ధర్మం గురించి పూర్తిగా అవగాహన లేకున్నప్పటికీ, ఈ రోజు సనాతన ధర్మాన్ని నిత్యం ఆచరిస్తూ, హిందూ ధర్మం కోసం అందరూ పోరాడాలని మరియు భారతదేశంలో హిందూ ధర్మం ఎంతో గొప్పదని తెలిపారు.ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి అని చెప్పారు.ప్రపంచంలో ఉన్న జీవచరరాశులన్నీ సమానమే అని భోధించిన గొప్ప ధర్మం సనాతన ధర్మమని అన్నారు.హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, హిందువులందరూ ఐక్యతతో ఉండి మన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు.హిందూ ధర్మం ఉన్నప్పుడు మాత్రమే దేశం సురక్షితంగా ఉంటుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పురప్రాంత ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా

## మండల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన, పోటీ నిర్వహణ

విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడమే ప్రభుత్వ లక్ష్యం-ఎంఇఓ వెంకట్

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్





తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల స్థాయి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఆదివారం దోమ మండల స్థాయి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ ఆవరణంలో ఎంఇఓ ఈ.వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వ్యాసరచన, పోటీలను పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై నిర్వహించారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సోమవారం జిల్లా స్థాయిలోను పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓ ఈ.వెంకట్ తెలిపారు.మండల స్థాయి వ్యాసరచన పోటీలో ఆంగ్ల మాధ్యమంలో నుండి మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ విద్యార్థినులు , పి కృష్ణ కారుణ్య రెండో స్థానం కే సంధ్య మూడవ స్థానం జి ప్రేరణ , వి గణేష్ తెలుగు మీడియం నుండి బాలికల ఉన్నత పాఠశాల దోమ పాఠశాల విద్యార్థిని జీ.సరళ,రెండవ స్థానం దిర్సంపల్లి పాఠశాల విద్యార్థిని కీర్తన, మూడవ స్థానం బడెంపల్లి జి ,శీనివాస్ ఎంపిక కావడం జరిగింది.వారిని ఎంఇఓ ఇ,వెంకట్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఇ,వెంకట్ ,ఉపాధ్యాయులు మల్లేష్,శివకుమార్,సరళ,వెంకట్రరాములు,సైదమ,సతీష్ మరియు విజయకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మండలంలో జోరురు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సాగుతుంది

ప్రజా గొంతుక పెబ్బేర్



వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలంలోని పాతపల్లి రంగాపూర్ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేయించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ మాట్లాడుతు హయాంలో జరిగిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ సభ్యత్వ కార్యక్రమాలను కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో కొంతమంది భూస్వాముల ఆదిపత్యాన్ని నియంత్రించి పేద బడుగు బలహీన వర్గాలను ప్రోత్సహిస్తూ.. అనేక అవకాశాలు కల్పించిన తెలుగుదేశం పార్టీ మీ మరింత విస్తృతస్థాయిలో పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఆదివారం నాడు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్న డైనమిక్ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో సైతం మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలందరూ కృత నిశ్చయంతో కృషి చేయాలని ఉద్బోధించారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు మహిళలకు వృద్ధులకు అనేక సంక్షేమ ఫలాలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనతో తెలంగాణలోని పేదవర్గాలు వివక్షకు గురౌతునాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో టిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలను విస్మరించాయని ఆరోపించారు పార్టీ సభ్యత్వ నమోదు పై ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వాన్ని స్వీకరించడానికి ఉత్సాహం చూపటం విశేషం అన్నారు.. ఇదే ఉత్సాహంతో సభ్యత్వ నమోదు జరుగుతుందని రామన్ గౌడ్ అన్నారు రవీందర్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పాతపల్లి గ్రామంలో కే. శిరీష అనే అమ్మాయి పి. జి. ఎకనామిక్స్ చదువుతున్నారు తెలుగుదేశం పార్టీ పై నారా చంద్రబాబు పై అభిమానం తో ఉత్సహంగా సభ్యత్వం నమోదు చేసుకున్నదాని రామన్ గౌడ్ అలాగే గృహినులు భీందుమతి, పద్మమ్మ, కే. శివశంకర్, ఏ. చరిత, సంధ్య,తదితరులు సభ్యత్వం తీసుకున్నట్లు తెలియచేసారు.

# విశ్వకర్మ సంఘ అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ .. కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపో దగ్గరలోని రాజీవ్ స్వగృహ నిర్మాణ ప్రాంతం నల్లగుట్ట దగ్గర నిర్వహించిన విశ్వకర్మ వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక వనభోజనాలు ఆధ్యాత్మిక పెంచడంతోపాటు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు.అత్యధిక మెజార్టీతో నా విజయంలో కీలకంగా వ్యవహరించిన విశ్వకర్మ సంఘం సభ్యులకు నా కృతజ్ఞతలని ,సంఘ అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, బొల్లోజు కిషోర్ చారి, శేషాచారి, అడ్వకేట్ కమలాకర్, నారాయణ, నరసింహ చారి, , దయాకర్ చారి, బాల బ్రహ్మచారి, బిక్షపతి చారి, వెంకటేష్ చారి, బ్రహ్మానంద చారి, వేణు చారి, కేశవాచారి, నారాయణ చారి, శ్రీనివాస్ చారి, జయం చారి తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో 20 కేజీల గంజాయి పట్టివేత.. ముగ్గురు అరెస్ట్

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 01(ప్రజా గొంతుక):



గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. డ్రగ్స్ ముఠా విచ్చలవిడిగా రెచ్చిపోతోంది. అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఓ డ్రగ్స్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం మాదాపూర్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టగా.. భారీగా గంజాయి పట్టిబడింది.గంజాయిని తరలిస్తున్న కారును పోలీసులు తనిఖీ చేయగా.. డిక్కీలో ని బాక్స్ ఏర్పాటు చేసి తరలిస్తున్న గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తీసుకొస్తున్నట్లు పోలీసులు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.నగరంలో మాదకద్రవ్యాల వ్యాపారం నిరంతరం పెరుగుతూనే ఉంది. గంజాయి విక్రయించే గ్యాంగులు నగరంలో యథేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. కొంతమంది గంజాయి, డ్రగ్స్ కొనుగోలు చేయాలంటే, ఫోన్ ద్వారా ఆర్డర్ చేస్తున్నారు. ఇలాంటి తరహా మాదకద్రవ్యాల గ్యాంగులపై పోలీసులు సీరియస్‌గా చర్యలు తీసుకుంటున్నా, నగరంలో మాదకద్రవ్యాల తరలింపు కొనసాగుతోంది. తాజాగా గచ్చిబౌలిలో శంషాబాద్ డిటిఎఫ్(డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్) అధికారుల ఆధ్వర్యంలో భారీగా గంజాయి లభ్యమైంది.పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు గచ్చిబౌలిలోని నానక్‌రామ్ గూడా ప్రాంతంలో, ఒక కారులో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు. 20 కేజీల గంజాయి ప్యాకెట్లను డిక్కీలో రహస్యంగా తరలిస్తుండగా, 13 డ్రై గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ సరఫరా విషయంలో ఒరిస్సా రాష్ట్రంలోని మాల్కన్‌గిరి జిల్లాకు చెందిన బిక్రం హిరా(24) ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అయితే అతను పోలీసుల నుంచి తప్పించుకోగా, మరో ముగ్గురిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఇక గంజాయి తరలించిన కారును సీజ్ చేశారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ నిధుల కేటాయింపులపై విచారణ డిమాండ్

బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



షాద్ నగర్ మున్సిపాలిటీ నిధుల కేటాయింపులు, పన్నుల వసూళ్లలో అవకతవకలపై బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపాలిటీ నిధులు వినియోగించాల్సిన పాలకవర్గం, అవినీతికి పాల్పడి హంగులు, ఆర్భాటాల కోసం కోట్లు వెచ్చిస్తోందని ఆయన ఆరోపించారు షాద్ నగర్ మున్సిపాలిటీలో నిధుల కేటాయింపు, వాటి వినియోగంలో అవకతవకలపై విజిలెన్స్ శాఖ వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అధికారుల తీరుపై విమర్శలు:పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసిన నిధులను అనవసర పనుల కోసం వృథా చేస్తూ, కొందరు అధికారులు మరియు పాలకవర్గం ఎగబడి తీసుకుంటున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.చిన్న పనులకు పెద్ద బిల్లులు:చిన్న పనులకు పెద్ద బిల్లులు వేసి నిధులను దుర్వినియోగం చేస్తున్న ఆధారాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ మరియు ఇతర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.జాతీయ జెండా స్థాపనపై వ్యయాలు:?35 లక్షల వ్యయంతో జాతీయ జెండా ఏర్పాటుకు నిర్ధారించడాన్ని ఆయన అనవసరం అన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు లేని పరిస్థితిలో ఈ ధనం వృథాగా వెచ్చించడం ప్రజాధనం దుర్వినియోగమేనని వ్యాఖ్యానించారు.అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకునే వరకు బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని, అవసరమైతే న్యాయపోరాటానికి వెళ్ళి పాలకులను జవాబుదారులను చేయించామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రజల ధనం యొక్క ఉపయోగం అడ్డగోలుగా జరిగిందని నిరూపించడానికి తమ వద్ద కొన్ని ఆధారాలు ఉన్నాయని, వాటిని తగు అధికారులకు అందజేస్తామని తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు మెరుగుపరచాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:






ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు వసతి సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రభుత్వం... వసతి గృహాల్లో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల వివక్షత చూపుతోందని, సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలుషిత ఆహారం కలుషితమైన నీతి వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని, ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఇతర డివిజన్ నాయకులతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీ నగరంలోని ఏకలవ్య పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ”రాష్ట్రం లో విద్యమంత్రి లేక విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన బోజన సదుపాయాలు,పరిసరాల పరిశుభ్రత లోపించయని,అనేకమంది విద్యార్దులు జబ్బుల బారిన పడుతున్నారని,ఆహారం విషపూరితం అయ్యి ప్రాణాల మీదికి వస్తున్న పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని,కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం విద్యా ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని,తక్షణమే హాస్టల్ విద్యార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ డివిజన్ నాయకులు మానే.రామకృష్ణ,మండల కన్వీనర్ కణితి.రాముడు, కో కన్వీనర్ ఎండ్. జానీ పాషా,నాయకులు కొత్తూరి. సీతారామారావు,బొల్లి వెంకట్రావు,కాల్వ పూర్ణయ్య,దామెర్ల శ్రీనివాస్,కొత్త మల్లేశ్వరరావు,లంకా శివ, మడకం భూపతి రావు, జంజూరి జయసింహ,జిలకర గంగరాజు,భూక్యా చందు నాయక్, భానోత్ నాగేశ్వరావు,కుమారికొంట్ల సూర్య,జంగిటీ రాము, పండ్రు రాంబాబు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య 15 వ వర్ధంతి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మలిదశ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని హెచ్ఎంటి కాలనీ పోచమ్మ టెంపుల్ వద్ద ఘనంగా నిర్వహించారు. పోలీస్ కిష్టయ్య ఒక ప్రభుత్వ ఉద్యిగిగా పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో తన చుట్టూ తెలంగాణ ఉద్యోగులకు జరుగుతున్న అవమానాలను సమైక్యవాదుల అణచివేతలను, కుట్రలను భరించలేక కలత చెంది నా ఊపిరి పోయినాసరే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోయాలనుకున్నడు పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ రివాల్వార్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ వాదుల గుండెల్లో మంటను రేకెత్తించింది ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అగ్నికీలలై ఎగిసి పడింది తెలంగాణ ఉద్యమం పోలీస్ కిష్టయ్య ఆత్మార్పణంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రభుత్వానికి పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించి పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్ , బిజెపి నాయకులు గరిగే శేఖర్ ముదిరాజ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు దమ్మని కుమారస్వామి ముదిరాజ్, గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పండుగ వెంకటేష్ ముదిరాజ్ , కోలా రవీందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళా నాయకురాలు పద్మ ముదిరాజ్ , రామకృష్ణ, టి.బాల్ రాజు ముదిరాజ్ ,ఎ. శ్రీనివాస్,ముదిరాజ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్,పాండురంగ ముదిరాజ్, దమ్మని యశ్వంత్ ముదిరాజ్ , ముదిరాజ్ సంగం సభ్యులు జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాధల సేవలో ఉప్పాల అంజయ్య




సమయం దొరికితే వృద్దాశ్రమంలో సేవలు
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సంపాదన లోనే జీవితం అన్నట్టుగా ఉండే ఈరోజు ల్లో వృద్ధులకు సేవ చేయడమే గొప్ప ఆస్తి అనుకునే ఉప్పాల అంజయ్య లాంటి వారు అరుదుగా ఉంటారు. వివరాల్లోకి వెళితే..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట సింహాపురి కాలనీ లో నివాసముండే అతని పేరు ఉప్పాల అంజయ్య... వృధాశ్రమం లో అందరికి అంజుబాబు గా పరిచయం...అంజయ్య ను చూడగానే మా అంజిబాబు వచ్చాడంటారు.అది అతని సేవానిరతి కి నిదర్శనం.చేసేది ఫార్మా కంపనీ లో మేనేజర్ స్థాయి ఉద్యోగం. సమయం దొరడమే తరువాయి అనాథ అనాధ ఆశ్రమాలలో సేవలు చేస్తూ గడపాలని నిర్ణయించుకొని వెళతాడు.ఉద్యోగం లో బిజీ గా ఉన్నా దొరికిన సమయాన్ని కుటుంబం కంటే అనాథ వృద్దులకు సేవకు వినియోగించుకుంటాడు. ఇతనికి పాటలు పాడడం ప్యాషన్ సంగీతపరమైన అన్ని పాటలు ఆలపిస్తూ ఆల్ రౌండర్ అంజబాబుగా అందరి మన్ననలు పొందుతున్నాడు. వృద్ధులకు సేవ చేస్తూ భక్తి పాటలు పాడుతూ వారిని ఆనంద పరుస్తుంటాడు.అతనికి చిన్నప్పటి నుండి సేవాదృక్పధం ఎక్కువే అని చెప్పాలి.గతంలో విద్యను బోధిస్తూ హైస్కూల్ లో విద్యావాలంటీర్ గా అనుభవం మంచి పేరు తెచ్చుకున్నాడు.సింగింగ్ ప్యాషన్, సంగీతపరమైన అన్ని పాటలు ఆలపిస్తూ ఆల్ రౌండర్గా మెప్పుకోలు.చిన్నప్పటి నుండి సేవాదృక్పధం,విద్య బోధిస్తూ హైస్కూల్ లో విద్యా వాలంటీర్ గా పని చేస్తూ అందరి మన్ననలు పొందాడు.ఊరి శివాలయంలో పూజలు స్వయంగా చేయడం,భక్తి కార్యక్రమాలు,ప్రతి ఏటా శివరాత్రి కి ఉత్సవాలు జరిపించడం వంటి భక్తి తత్పరత.ఎక్కువే అని చెప్పాలి.అనాధ ఆశ్రమంలో తనకు తగ్గ సాయం చేయడం, ఓల్డ్ ఏజ్ హోమ్ లో వారితో గడపడం కలిసి భజనలు చేయడం మక్కువ కళల పట్ల పాటల పట్ల ఎక్కువ ఆసక్తి. ఇప్పటి వరకు స్టార్ మేకర్ సింగింగ్ ఆప్ లో పదివేల పైచిలుకు పాటలు పాడి వెరిఫైడ్ సింగర్ అవార్డు సైతం అందుకున్నాడు. ఇతను భవిష్యత్ లో మరిన్ని అవార్డు లు అందుకోవాలని కోరుకుందాం.

# ఎస్సీ వర్గీకరణ అంటే మాల సోదరులకు భయం ఎందుకు

- ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అని రాజ్యాంగంలోనే రాసి ఉంది
- వర్గీకరణకు వ్యతిరేకిస్తే మాలలు అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు
- షాద్ నగర్ నియోజకవర్గ దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ

ప్రజా గొంతుక రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అని ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచారు అని షాద్ నగర్ నియోజవర్గ దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు. అసలు ఎస్సీ వర్గీకరణ అంటే మాల సోదరులకు భయం ఎందుకు సమాధానం చెప్పాలి అన్నారు.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగా పెద్ద రాష్ట్రాలు చిన్న రాష్ట్రాలుగా విడిపోవచ్చునని ఆనాడే రాజ్యాంగంలో పొందు పరిచారు రాజ్యాంగం ప్రకారంగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా రాజ్యాంగంలో ఉన్నది అని తెలిసి కూడా.రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న నా మాల సోదరులారా అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు.. రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాల పేర్లతో విద్యా రంగాలలో. ఉద్యోగారంగాలలో రాజకీయ రంగాలలో అనుభవిస్తూ 59 ఉపకులాల పేర్ల తో దోచుకొని అనుభవిస్తున్నారని గుర్తు చేశారు.. ఇది గమనించిన సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ మాదిగలకు .మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల వారిగా అమలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఉదాహరణకు ఒక తల్లికి నలుగురు కొడుకులు తల్లి చేసిన ఒక్క రొట్టె నలుగురు కొడుకు లారా సమానంగా తినండి అని చెప్పింది. . అందులో నలుగురిలో ఒక్కరు ఆ ముగ్గురి దగ్గర నుండి బలంగా ఉన్న అన్న తమ్ముళ్లలో ఒక్కడు . ప్రతిరోజు రోజు లాక్కొని మొత్తం తింటున్నాడు మిగిలిన ముగ్గురు అన్నదమ్ములు ఆకలితో బక్క చిక్కిపోయారు.. . ఆ తల్లి గమనించి నాలుగు భాగాలుగా విభజించి సమానంగా నలుగురు కొడుకులకు సమానంగా పెట్టింది అని గుర్తు చేశారు.. . నా మాల సోదరులు మరి మాకు ఒక్కరికే ఆ ఒక్క రొట్టె మాకే కావాలని అనుకున్న సంగతి కూడా గుర్తు చేశారు.. అందుకోసమే ఎస్సీ లో ఉన్న 59 ఉపక్కులాలకు సనంమానంగా ఎస్సీ రిజర్వేషన్లు పంచాలని ఉద్దేశంతో సుప్రీమ్ కోర్టు తీర్పునిచ్చిన సంగతి కూడా గుర్తు. ఎస్సీ వర్గీకరణకు ఎన్ని అడ్డ కాలు వేసిన ఎస్సీ వర్గీకరణ మాత్రం రాజ్యాంగం స్ఫూర్తితో. సుప్రీంకోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి.ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెడతారని మాదిగలకు పూర్తి నమ్మకం ఉందని . షాద్ నగర్ నియోజకవర్గం దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో అల్వాల రమేష్ ఇంటి వద్ద మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 25 తేదీన క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా క్రైస్తవ సోదరి, సోదరులతో కలిసి మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుప్రభువు జన్మదిన వేడుకలు ముందస్తుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభువుని ప్రార్థించి ప్రజలను కాపాడాలని లోకాన్ని రక్షించాలని వేడుకున్నారు. ప్రభువు పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన సంరక్షకుడని తెలిపారు. ఈ సందర్భంగా దైవజనులు ఫాదర్ సోలో మెనూ, మార్తా, థామస్, ఇర్మియ, మార్క్, లాజర్ ,స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమర వీరునికి ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:01

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైన మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఘన నివాళులు అర్పించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి తోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, బల్దేవ్ రెడ్డి మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ టి యు ఎఫ్ టి వి ప్రతినిధి వెంగళ భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ 1969 ఉద్యమకారులు కొండ స్వామి మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి గ్రేటర్ నాయకులు జగన్ యాదవ్ బ్రిడ్జ్ చేసి నాయకులు శ్రీను, కమలాకర్, ప్రమోద్, సిరా శీను తదితరులు పాల్గొన్నారు...

## మాలల సింహగర్జనకు తరలిన నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంహైదరాబాద్ లో జరుగుతున్న మాలల సింహగర్జన బహిరంగ సభకు భారీగా బయలుదేరిన మాలమహానాడు నాయకులు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి బయల్దేరిన మాల శ్రేణులు. మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నర్సయ్య , మాల మహానాడు జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవుల రాజేష్ , కార్యక్రమంలో తమ్మడి మహేందర్ ,చెవుల నర్సయ్య , బాలకృష్ణ ,చెవుల ప్రశాంత్,బొమ్మర్ల యాదగిరి అఖిల్ మాల , రాకేష్ మాల, అశోక్ మాల , నవీన్ మాల, బందేల సిద్దులు , తాడెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తా...

### బి ఎన్ ఆర్ కే ఎస్ టౌన్ అధ్యక్షులుగా గంధమల్ల కిష్టయ్య ఏకగ్రీవ ఎన్నిక



ప్రజా గొంతుక బచ్చన్నపేటబచ్చన్నపేట భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులుగా గంధమాల కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా రాగిరి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్,సహాయ కార్యదర్శిగా ఇరుగు మహేందర్, కోశాధికారిగా కుక్కుడాల పాండురంగం,ఆర్గనైజర్ గా గుడ్ల మనోహర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య మాట్లాడుతూ భవన కార్మికులకు ఎ లాంటి సమస్యలు వచ్చిన తమ ముందుండి పరిష్కరిస్తానని వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అమలుపరచాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికుడికి 5000 పెన్షన్ ఇవ్వాలని కార్మికుల బ్రతుకున్నంత వరకు కార్డును కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య,అల్వాల ఎల్లయ్య, కుకుడాల పుల్లయ్య,అల్వాల నాగరాజు, రాగిర్ మురళి,గంధమాల జంపయ్య, టేకులపల్లి సంపత్, కర్రె రవికుమార్ సిద్ధులు,కేశయ్య,కిషన్, జంధ్యాల ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు జీవుల ఆశాజ్యోతి మాజీ డిఎస్పి

### పట్టభద్రుల ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మదనం గంగాధర్ ని గెలిపించండి.

### బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు





ప్రజా గొంతుక/హుజరాబాద్ బడుగు జీవుల ఆశాజ్యోతి మాజీ డిఎస్పి మధనం గంగాధర్ అనీ బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ బాయ్గా. సంచార జీవిగా చదువుకొని ఎస్సైగా, సీఐగా,డీఎస్పీగా తను సర్వీస్ అందించే ప్రజలకు సేవ చేశారని అన్నారు. త్వరలో జరగబోతున్న పట్టభద్రుల ఎలక్షన్లో నిలబడడం కొరకు 12 సంవత్సరాలు డిఎస్పీగా సర్వీస్ ఉన్న తన పదవికి రాజీనామా చేసి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడ్డ శ్రీ మధనం గంగాధర్ డీఎస్పీ(విఆర్ఎస్) మొదటిసారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా. హుజురాబాద్ వాకర్స్. మరియు జమ్మికుంట వాకర్సుతో ముఖాముఖి చర్చించడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించగలరని. రెండు పట్టణాలకు సంబంధించిన వాకర్స్ ని కోరడం జరిగింది. 2. పట్టణాలకు సంబంధించిన వాకర్స్ కూడా సానుకూలంగా స్పందించి మా మొదటి ప్రాధాన్యత ఓటు వేయడం. వేయించడం మీ గెలుపులో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిగిరి సంపత్ కుమార్. వానరాశి జాన్. రేవల్లి వెంకటేష్. చింతల అంజి. తూర్పాటి రాజు. తూర్పాటి చిన్న. భూతం అంజి. మోటం రామ్ కుమార్. తూర్పాటి రాజు జమ్మికుంట. తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా యాట మహేందర్





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా యాట మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎద్దు రవీందర్ ,ప్రధాన కార్యదర్శిగా కుర్రం సాగర్ సహాయ కార్యదర్శిగా జంజాల ఉపేందర్, కోశాధికారిగా పిట్టల నవీన్, ఆర్గనైజర్ గా దేవి కరుణాకర్లను యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. సభ్యులందరూ అధ్యక్షుడిని ,ఉపాధ్యక్షుడి ని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాట మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెంట్రింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ సంఘం నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘంలోని సమస్యలు పరిష్కరించడానికి అందరం ఒకతాటిపై ఉండాలని ఆయన అన్నారు.

# షాద్‌నగర్‌లో బీసీ సేన ఆధ్వర్యంలో కుల గణనపై చర్చ






ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్‌నగర్ నియోజకవర్గంలో బీసీ సేన ఆధ్వర్యంలో కుల గణనపై చర్చా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, బీసీ నాయకులు పాల్గొన్నారు. కీ వ్యాఖ్యలు, కుల గణనకు మద్దతు, కానీ ఆచరణ కీలకం,"కుల గణన చేయడాన్ని మేము మద్దతు ఇస్తున్నాం. కానీ ఇది కేవలం పత్రాలపై పరిమితం కాకుండా ఆచరణలోకి రావాలి," అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య అన్నారు."ఇది మరో సమగ్ర కుటుంబ సర్వే లాగా మిగిలిపోకుండా చూడటం కాంగ్రెస్‌లో బీసీల బాధ్యత," అని ఆయన సూచించారు. బీసీల హక్కులకు న్యాయం,బీసీ జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో డబ్బు పంచటానికి, ఓట్లు వేయించేందుకు బీసీలను కోరుతారు, కానీ సీటు మాత్రం అగ్రకులాలకు ఇస్తున్నారు. ఇది అన్యాయం" అని వ్యాఖ్యానించారు. బీసీ కుర్చీలపై అగ్రకులాల ఆధిపత్యం ఇకపై నిలిచిపోకూడదని, అందుకోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐక్యత అవసరం:బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలు ఐక్యంగా ఉంటేనే అగ్రకులాల బలం తగ్గుతుందని వారు అభిప్రాయపడ్డారు."ఇది సమానత్వం కోసం పోరాటం. మన హక్కులు మనమే పొందాలి," అని నాయకులు వ్యాఖ్యానించారు. చర్చలో పాల్గొన్న ప్రముఖులు:అందె బాబయ్య (బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బర్క కృష్ణ బీసీ జాతీయ అధ్యక్షులు,రాము (రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు,పెంటనోళ్ళ నర్సింహ మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు,ప్రశాంత్ ముదిరాజ్(బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,నీరటి రాజు బీఎస్పీ తాలూకా అధ్యక్షులు,నరేష్ బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు,నరసింహ చారి (బీసీ సేన ప్రధాన కార్యదర్శి,మల్లేష్ పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు,కుర్మ కృష్ణ (కిట్టు) (నందిగామ బీసీ సేన నాయకులుకుల గణన పత్రాలపై ఆగకుండా ఆచరణలో ప్రవేశపెట్టాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల ఐక్యతను ముందుకు తీసుకువెళ్లాలని, తమ రాజకీయ, సామాజిక హక్కుల కోసం ఉద్యమాలు మరింత బలపడాలని సమావేశంలో భాగస్వాములు పేర్కొన్నారు.

# ఎస్ఐ మధుకర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 01:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,గూడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఊష గౌని శంకర్ ఆధ్వర్యంలో శివంపేట మండల కేంద్రానికి ఇటీవల నూతనంగా విచ్చేసిన ఎస్ఐ మధుకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హమీద్, హరిబాబు గౌడ్, నరసింహులు, ఇంజాస్, ఇంత్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ఇరవై ఐదు ఎకరాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణంపేద విద్యార్థులు చదివే గురుకుల పాఠశాలలో అన్ని రకాల వసతులు, నాణ్యతగల రుచికరమైన భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యతగల భోజనం అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట కస్తూర్బా గాంధీ మైనారిటి గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ తో కలిసి ఆయన సందర్శించి అక్కడ బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటిస్తున్న సిబ్బంది కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జిలను ,కాస్మొటిక్ చార్జిలను పెంచారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇరవై ఎకరాలలో పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. తాను కస్తూర్బ మైనారిటి పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. స్ప్రెడ్ ఇండియా– సువెన్ ఫార్మా సహకారంతో ఏడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలకు ప్రహారి గోడ నిర్మాణం చేస్తామని చెప్పారు. పాఠశాల లో తరగతి గదుల కొరత వుందని, కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులను, వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి గామయ్య, ఎస్ సి సంక్షేమ అధికారి లత, ఎస్ టి సంక్షేమ అధికారి రమేష్ నాయక్, డిఇవొ అశోక్, గురుకుల పాఠశాల స్పెషల్ ఇంఛార్జ్ నారాయణమ్మ, డిసిడివొ పూలన్, కౌన్సిలర్ లు మహమ్మద్ షఫి, వెలుగు వెంకన్న, రామ్మూర్తి యాదవ్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్ , నిమ్మల వెంకన్న, యాట ఉపేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురభి కాలనీవాసులకు అండగా ఉంటా : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 1 (ప్రజా గొంతుక):



శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలో ఇటీవల జరిగిన సురభి కళాకారుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శేఖర్, వెంకట్ రెడ్డి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ప్లే గ్రౌండ్ లో ఐమాస్ లైట్, తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. సురభి కాలనీలో దాదాపుగా సీసీ రోడ్లు పూర్తవుగా మిగిలిన ఒకటి, రెండు బిట్ లను త్వరితగతిన పూర్తి చేయిస్తానని అన్నారు. అనంతరం సురభి కాలనీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురభి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ ఏ చంద్రశేఖర్, ఆర్ వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయ కృష్ణ, సెక్రటరీ వెంకట భాను, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, ట్రెజరర్ సుధ, గౌరవ సలహాదారులు సుబ్బారావు, ఆర్ కోదండరావు, మాజీ సెక్రటరీ రమణ కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

గ్యాస్ పైప్, రెగ్యులేటర్ ను నిత్యం చెక్ చేసుకోవాలి మహిళలకు వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన ఇండేన్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ అంకుర్, డీలర్ తోట శ్యామ్ ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:







గ్యాస్ సిలిండర్ వాడకంలో మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఇండేన్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ అంకుర్ అన్నారు. స్థానిక సిద్దార్థ స్కూల్ నందు ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన వంటల పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు నిత్యం అప్రమత్తంగా వుండాలని, గ్యాస్ పైప్, రెగ్యులేటర్ ను చెక్ చేసుకుని , పైప్ లైన్ దెబ్బతింటె మార్చుకోవాలని అన్నారు. మహిళలకు సిలిండర్ లు, స్టౌలు సమకూర్చి వంటల పోటీలను నిర్వహించిన మహిత ఇండేన్ గ్యాస్ డీలర్ తోట శ్యామ్ ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ ఇంటి వద్దకు వచ్చే గ్యాస్ డెలివరీ సిబ్బంది నిర్వహించే సేఫ్టి చెక్ లో పాల్గొని సురక్షితమైన వంట గ్యాస్ వాడకంలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్యాస్ లీకేజ్ జరిగినట్లయితే వెంటనే తమ ఏజన్సీ కి ఫోన్ చేయాలని, లేదా 1906 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంటల పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు గ్యాస్ స్టవ్ ను బహుమతి గా అందజేసినారు. ప్రథమ బహుమతి శైలజ, ద్వితీయ బహుమతి మౌనిక, త్రతీయ బహుమతి ని హారిక సాధించారు. వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిహెచ్ రోజా, రాజేశ్వర్, సోమయ్య, గోపాల్, శారద, ఈశ్వర చంద్ర, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,

(ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)





షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భాన్ని విజయోత్సవాలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని ఆయన వివరించారు.డైట్ చార్జీలు మరియు కాస్మొటిక్ ఛార్జీల పెంపుదలడీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలుపారదర్శకమైన బదిలీ విధానంవంటి కీలక నిర్ణయాలతో విద్యా రంగానికి కొత్త ప్రేరణ అందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు, అధికారులు, మరియు నాయకులు పాల్గొన్నారు:మండల విద్యాధికారి మనోహర్మున్సిపల్ కమిషనర్ వెంకన్నతహశీల్దార్ పార్థసారధిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్టౌన్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్యమాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వంసీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, ఖదీర్, యాదగిరి యాదవ్, రాయికల్ శ్రీనివాస్ తదితరులు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# నడికూడ రఘునాథ్ యాదవ్ అంతర్జాతీయ సేవారత్న అవార్డు

(ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)



ఈ నెల 15వ తేదీన ఢిల్లీలో జరుగనున్న అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అంతర్జాతీయ సేవారత్న అవార్డు కోసం షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్ ఎంపికయ్యారు. ఈ అవార్డు ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కరిని ఎంపిక చేసే ప్రక్రియలో, ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కింది.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం ఆధ్వర్యంలో నడికూడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది.నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు, బీద విద్యార్థులకు, మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నవారిని గుర్తించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి సేవలను మరింత విస్తరించడమే ఈ అవార్డుకు ఉద్దేశమని చెప్పారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోణి మల్లేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు దన్నాడ జంగయ్య యాదవ్, భయ్యని రవీందర్ యాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్, నడికూడ రమేష్ యాదవ్, నడికూడ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొని, అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు.

# కుల మతాలను వాడుకొని ప్రజలను విభజిస్తున్నారు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్









కులమత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనటం నేరం...మాస్ లైన్ జనబోజనాలలో వక్తలు జన భోజనాలో అంచనాకు మించి పాల్గొన్న ప్రజలు జన భోజనాలను అపురూపంగా ఆదరించిన ఖమ్మం ప్రజలు.. ప్రత్యామ్నాయ సంస్కృతి పెంపొందించేందుకు సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో మలీదు జగన్ మామిడి తోటలో జరిగిన కుల మతాతీత జన భోజనాలను జయప్రదంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వక్తలు మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య మాజీ మావోయిస్టు జంపన్న స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల మతాలు వైరుధ్యాలను పెంచి రాజకీయ పబ్బం పొందేందుకు కులమతాలను నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా అశేష ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చైతన్యమైతే పాలకుల ఆటలు సాగవు కనుక ప్రజల మధ్య తప్పుడు చరిత్రను సాంస్కృతిని సమాజ సమాజం ఆమోదించని సనాతన ధర్మాలను పెంపొందిస్తున్నారని వారు అన్నారు అన్నం మెతుకులపై కులాన్ని అంటించి రాజకీయ లబ్ధి పొందేందుకు కుల భోజనాలను పెంపొందిస్తున్నారని వారు రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాలు ఎలా పాల్గొంటారు అని వారు ప్రశ్నించారు కులభోజనాలకు పోవడం ఘనంగా చాలామంది భావిస్తున్నారని ఆ బాబా జానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందని అన్నారు మనువాదం పెచ్చరుతున్న ఈ సమాజంలో ప్రజలు ఐక్యతను ప్రదర్శించాలని వక్తలు పిలుపునిచ్చారు ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఖమ్మం ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి తెలంగాణ ప్రజలు ఖమ్మం గుమ్మం వైపు చూస్తున్నారని ఈ సాంస్కృతిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రయత్నించాలని వారు కోరారు జన భోజనాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు ఆడి పాడిన రంజంప చేశారు.వక్తలు జన భోజనాలను ఇంత ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులని అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కొల్లేటి నాగేశ్వరరావు శోభ కే శ్రీనివాస్ తేజ రాకేష్ మంగతాయ్ లక్ష్మణ్ హనుమంతరావు ఆజాద్ వెంకటేష్ లక్ష్మణ్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు ధరణి కృష్ణ లెనిన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.ఏడుగురు పందెం రాయుళ్ల అరెస్ట్,పరారిలో మరికొంత మంది.




ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాసుల పల్లి గ్రామ శివారు లో రహస్యంగా డబ్బులు పందెం గా పెట్టి కొంత మంది పందెం రాయుళ్లు పందెం కోళ్ల తో పందెలకు పాల్పడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ ,సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించి పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతున్న ఏడుగురు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 13 పందెం కోళ్లు ,60 కత్తులు, 05 మొబైల్స్ 6530/- నగదు స్వాధీనంచేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పరారీలో మరి కొంతమంది ఉన్నారు.పట్టుబడిన వారి వివరాలుతాళ్ల. రాములు, రాగినేడు,యాదగిరి. రాగినేడు, రావుల. మధునయ్య, పాలకుర్తి,వెంకటేష్, కొత్తపల్లి .మూల.మహేందర్, బ్రాహ్మణపల్లి. బుడగడ్డ నర్సయ్య పెద్దపల్లి ,మైదాంపల్లి రవితేజ, సుల్తానాబాద్.

## శ్రీదత్తాత్రేయ స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు

బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ పోలీసుల ప్రకటనను స్వాగతిస్తూ(ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో)





బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని 3వ వార్డు చటాన్ పల్లిలో గల శ్రీదత్తాత్రేయ స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. షాద్ నగర్ పోలీసులు ఇటీవల చేసిన ప్రకటనలను స్వాగతిస్తూ ఆదివారం ఉదయం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో నివసించేప్పుడు ప్రతి ఒక్కరి బాధ్యతగా అనుకోని సహాయం అందించడం అవసరం అని చెప్పారు. ఆయన భవిష్యత్తులో సీసీ కెమెరాలు దేవాలయాల సంరక్షణలో ఎంతో ఉపయోగపడతాయని, ఇవి భద్రత పెంచడం మరియు బాధ్యతగా అందరినీ ప్రోత్సహించడం కొరకు మిత్రమై ఉంటాయని తెలిపారు.



## పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 3 న టీటీడీ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

డిసెంబర్ 11న గీత జయంతిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ 2024 గీత జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు జిల్లాలలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం నిర్వహిస్తున్నామని,డిసెంబర్ మూడున పెద్దపల్లి లో గల ఆర్డిఓ ఆఫీస్ ప్రక్కన మజీద్ సమీపంలో అరవింద స్కూల్లో తిరుమల తిరుపతి దేవస్థానం భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఆరవ అధ్యాయం ఆత్మ సయంమయోగం లోని 47 స్లోకాలను ఆరు ఏడు తరగతులు ఒక విభాగం ,8 9 తరగతులు రెండో విభాగంగా ఏర్పాటు చేసి అలాగే 18 సంవత్సరాలు దాటిన వారికి భగవద్గీత లోని 700 శ్లోకాలు పై పోటీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు,తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ప్రశంసా పత్రాలు అందజేస్తారు. గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో కూడా పోటీలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని,కావున పిల్లల ,తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు పిల్లలను పోటీలో పాల్గొనేలా ప్రోత్సహించి చిన్నతనం నుండే భక్తి భావాన్ని పెంపొందించేలా తయారు చేయాలని ఈ పోటీలో పాల్గొనేలా ప్రతి ఒక్కరు సహకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వహణాధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి ధర్మాచార్యులు, మెంగని చంద్రశేఖర్ తెలియజేశారు ఈ కార్యక్రమం పాల్గొనేవారు సంప్రదించాల్సిన సెల్ నెంబర్ 99120 78519.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 01



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం ఉదయం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాఠశాలలోని హాస్టల్ ను వంట గదిని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి బ్రేక్ పాస్ట్ చేశారు విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ప్రతిరోజు నాణ్యమైన టిఫిన్ పెడుతున్నారా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు కిచెన్ షెడ్ మరియు వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని తాజా కూరగాయలు ఆకుకూరలతో భోజనం తయారు చేయాలని మెనూ బోర్డులను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు మరియు హాస్టల్ సిబ్బందికి సూచించారు విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఎవరికైనా జ్వరం వచ్చిన అనారోగ్యంగా ఉన్న గుర్తించి వెంటనే వైద్యం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాజీ సర్పంచ్.పరామర్శించిన దాసరి. ఉష .



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలోని సబ్బితం గ్రామ మాజీ సర్పంచ్ గొంకిడి శ్రీనివాస్ అనారోగ్యంతో కరీంనగర్ చల్మడ ఆనందరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష . ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకుడు బొల్లాం భూమేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి

శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 1 (ప్రజా గొంతుక):



తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు పుట్టకొక్కుల పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి ని చందానగర్ లోని గంగారం లో ఆదివారం దొంతి శేఖర్ ముదిరాజ్, దొంతి శ్రావణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోలీసు కిష్టయ్య చేసిన త్యాగం మర్చిపోలేనటువంటిదని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంటల యాదగిరి ముదిరాజ్,దొంతి రాజేందర్ ముదిరాజ్, మార్ని రాజుముదిరాజ్,వంటల నరసింహ ముదిరాజ్,దొంతి నరసింహ ముదిరాజ్ ,దొంతి శ్రీనివాస్ ముదిరాజ్,దొంతి శ్రీధర్ ముదిరాజ్, దొంతి వంశీ ముదిరాజు, తదితరులు పాల్గొన్నారు

## మండల విద్యాధికారి రాజయ్య ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




సుల్తానాబాద్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఏ.రాజయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవం అంశంపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారిలో ఏ.జశ్విత 9 వ తరగతి..ప్రథమ బహుమతి, ఏ.సాత్విక 8వ తరగతి. ద్వితీయ బహుమతి మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికలు సుల్తానాబాద్ నుండి డి.శ్రీనిధి 10 వ తరగతి ,తృతీయ బహుమతి ఆదర్శ పాఠశాల గర్రెపల్లి నుండి విజేతలుగా నిలిచారు వీరికి మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సురేష్ .వి.లక్ష్మణ్ రిటైర్డ్ ,వేగోళం తిరుపతి,వి.సదానందం , వి.కిరణ్ కుమార్ సి ఆర్ పి లు పాల్గొన్నారు .

## మాల సింహగర్జనకు తరలి వెళ్లిన నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 01

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఆదివారం హైదరాబాదులో తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మాల సింహగర్జనకు మండలం నుండి దాదాపు 300 మంది వివిధ గ్రామాల నుండి తరలి వెళ్లారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించినట్లు తెలిపారు. కొంతమంది నాయకులు మాలలు మనువాదులంటూ రకరకాల మాటలతో అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వారి మాటలను తిప్పి కొట్టడానికి మాలల సత్తా చాటడానికి చలో హైదరాబాద్ వెళ్తున్నట్టు తెలిపారు. ఐకమత్యంగా ఉన్న ఎస్సీలను విడగొట్టడానికి కుట్ర జరుగుతున్నదని అన్నారు.

## స్మశాన వాటికను అభివృద్ధి చేయండి.. .

పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని కోరిన కొండాపూర్ మార్తాండ్,ప్రేమ్ నగర్ కాలనీ వాసులు
శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 1 (ప్రజా గొంతుక):



స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలనీ ఆదివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీ వాసులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,ప్రహరి గోడ ను నిర్మాణం చేపట్టి , మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్ లను ఏర్పాటు చేయాలని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్మశాన వాటిక లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్ చౌదరి ,తిరుపతి, వెంకటేశ్వర రావు, ఖాదర్, పాపారావు, యాదగిరి, దామోదర్, మహేందర్, రాజు, సంతోష్, ప్రభాకర్ , శివ ,రాజేష్, రమేష్ ,సతీష్, బాలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షిక వేడుకలు




శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 1 (ప్రజా గొంతుక):

సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షిక వేడుకలు ఆదివారం మాదాపూర్లోని శిల్పకళా వేదికలో 'కళాకుంజ్ 2024' పేరిట సందడిగా సాగాయి. బాచుపల్లి, ఆమీన్పూర్ శాఖలకు చెందిన విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలతో ఆలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అహ్మదాబాద్ ఐఐఎం ప్రొఫెసర్ కాథన్ దుష్యంత్ శుక్లా, విద్యావేత్త రంజితా రావులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ, పెద్దలను గౌరవించే తత్వం, సమాజం పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు పాఠశాల వ్యవస్థాపక, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేదలకు అండగా ఎన్నారై రామ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ధర్మసాగర్ మండల కేంద్రంలో గత పది నెలల క్రితం బొడ్డు విల్సన్ అనే వ్యక్తి చనిపోగా ఆయన భార్య అయినా బొడ్డు సుమలత గత 15 రోజుల క్రితం మరణించింది కాగా వారి కుమారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలు అయ్యారు వీరికి చేయూతను అందించడానికి నారాయణగిరి గ్రామానికి చెందిన ఎన్నారై వల్లపు రెడ్డి రామ్ రెడ్డి మానవ దృక్పథంతో ముందుకు వచ్చి వారికి 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించి వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బొడ్డు ప్రదీప్ కుమార్, బొడ్డు లెనిన్, బొడ్డు ప్రేమ్ రాజ్, బొడ్డు రఘు, కొట్టే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



నల్గొండ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రం గడియారం అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ చిత్రపటం నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన వీరుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజు తెలంగాణ సాధించిన తర్వాత వారి విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు అదేవిధంగా ముదిరాజుల చిరకాల కోరిక బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు తొలి అమరుడు విద్యార్థి దశ నుంచి పోరాటం చేసిన మహనీయుడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాదని ఆందోళన ఆందోళన చెందుతూ టవర్ ఎక్కి వారి యొక్క తుపాకితో కాల్చుకొని అమరుడైన పోలీస్ కృష్ణకు జోహార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేశబోయిన శంకర్ ముదిరాజు , లోకనబోయిన రమణ ముదిరాజ్ , వెలుగు యాదయ్య ముదిరాజ్ , పాముల అశోక్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండబోయిన రాములు ముదిరాజు, గుర్రంపోడు మండల అధ్యక్షులు జిల్లబోయిన యాదయ్య ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కోట్ల సైదులు ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కోట్ల సునీతా దేవి ముదిరాజ్,గీతా ముదిరాజ్, చామ్లేడు గ్రామ సర్పంచ్ మాజీ చాడ చక్రవర్తి ముదిరాజ్ , బైరు బలరాం ముదిరాజ్, మాడుగుల పల్లి మండల అధ్యక్షులు తవిటి సైదులు ముదిరాజ్, గుండబోయిన లింగయ్య ముదిరాజ్, సిద్ధం వెంకన్న ముదిరాజ్, నిమ్మల సైదులు ముదిరాజ్, మర్రి శ్రీనివాస్ ముదిరాజ్, తోట మధు ముదిరాజ్, రాజు ముదిరాజ్, పాండు ముదిరాజ్, తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు

## 920 సేవా కార్యక్రమాలు చేసిన లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న అన్నదానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 157 వ వారం కార్యక్రమంలో భాగంగా మా డిగ్రీ కళాశాల ఏపీ.ఆర్.డి.సి- నాగార్జునసాగర్ మిత్రుడు కత్తిమండ చిట్టిబాబు వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీ సెంటర్ వద్ద సుమారు 250 మందికి అన్న సంతర్పణ చేయడం జరిగింది.చర్ల మండలంలోని పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు ఏర్పడిన మీకోసం మేమున్నాం సహాయక సమితి ద్వారా ఇప్పటి వరకు 920 సేవా కార్యక్రమాలు చేపట్టి సుమారు 90 లక్షల రూపాయలు వితరణలు చేయడం జరిగిందని,అలాగే గత 57 వారాలుగా వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానాలు చేయడం జరిగిందని,మున్ముందు చేపట్టే కార్యక్రమాలకు కూడా తమ ధాతృత్వాన్ని చాటుకోవాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో ముమ్మనేని అరవింద్, కొంగూరు నర్సింహారావు, శిరిపురపు శివ, పాశికంటి సంతోష్,దొడ్డి సూరిబాబు,రేగల్ల వెంకట రమణ, ఉమ్మలేటి మల్లికార్జునరావు,దొడ్డి రమణారావు,సొల్లంగి నాగేశ్వరరావు, కర్ణాటి మధు,చింతల రాము తదితరులు తమ సేవలందించారు .

# మంచి సౌమ్యుడు,గుణశీలి మా శీనన్న:మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ...మన అధినేత కేసీఆర్ వెన్నంటి నడిచి, పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి శ్రీనివాస్ రెడ్డి 20 ఏళ్ల పాటు సేవలందించినందుకు పార్టీ ఎప్పటికీ శ్రీనివాస్ రెడ్డి కి వారి కుటుంబానికి రుణపడి ఉంటుందని అన్నారు.శ్రీనివాస్ రెడ్డి తొలి, మలిదశ ఉద్యమకారుడని అన్నారు.శ్రీనివాస్ రెడ్డి పార్టీకి సేవలందించడంలో తోడ్పడిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓరుగల్లు బిడ్డగా శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ వ్యాప్తికి, బీఆర్ఎస్ పార్టీకి ఎంతగానో తోడ్పాటునందించారని అన్నారు శ్రీనివాస్ రెడ్డి గారు అందించిన సేవలకు కృతజ్ఞతగా శాలువాతో, పూలమాల తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు .